118) ధన్యాసి

ప॥ చిత్తగింతువు రావయ్య చెలికడకు। పొత్తుల తలపోతల బోగించీని॥

చ॥ మనసు నిలువ రాక మాటలను బొద్దువోక। వొనరి విరహమున నున్నది చెలి।
కొనలు సాగిన యాల కొప్పున బెట్టేసెస। దనివోక కూటమికి దమకించీని॥

చ॥ చెమటల దొప్పదోగి సిగ్గులనే కడుమాగి। అమరిన జవ్వనాన నలసీజెలి।
తిమురు వలపులను తియ్యని సొలపులను। జమళిపులకలతో జాజుకొనీని॥

చ॥ యెగురు చూపులు చూచి యిట్టె కౌగిటికి లాచి। ముదమున జేతులెత్తి మొక్కీ జెలి।
అదన శ్రీవేంకటేశ అట్టె నీవు గూడగాను। వుదుటు గళలు రేగి వూరుపు లాగీని॥